# తెలుగు శాఖ
## సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల
సుంకేసుల రోడ్డు, కర్నూలు - 518004.
(www.sjcknl.edu.in)
(Affiliated to Rayalaseema University, Kurnool, A.P.)


---

## వేమన :[ 1652-1730 ]

వేమన ప్రజాకవి , సంఘసంస్కర్త. వానకు తడవనివారు, 'విశ్వదాభిరామ వినురవేమ' అనే మాట వినని తెలుగువారు ఉండరు. ఒక్క వేమన పద్యముకూడా రాణి తెలుగువారుండరు అని లోకోక్తి. వేమన సమాజంలోని కులతత్వాన్ని, అధికారతత్వాన్ని, అహంకారాన్ని,సంపన్నుల దాష్టీకాన్ని నిరసిస్తూ ఊరూరా తిరుగుతూ ఆటవెలది పద్యాలలో తత్వాలు బోధించాడు. ప్రజలకు నీతి, భక్తి, వైరాగ్య సారాన్ని బోధించాడు. వేమనగారు తెలుగుసాహిత్యముద్వారా ఆటవెలది పద్యాలతో చేసిన సమాజాసేవను గుర్తిస్తూ మనరాష్ట్ర ప్రభుత్వము వేమన జన్మదినమైన జనవరి 19 ని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని 2020 డిసెంబర్ 30 న GO NO : 164 ను విడుదల చేసింది.

# వేమన జయంతి సందర్భంగా వేమన పద్యాల పోటీ

సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యములో జనవరి19 ప్రజాకవి వేమన జయంతిని పురస్కరించుకొని మా కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్రజాకవి వేమన గురించి, వేమనశతకము లోని అతని కవిత్వము గురించి తెలుగు సాహిత్యములో వేమన విశిష్ఠత గురించి గుర్తుచేసే ఉద్దేశ్యముతో మాకళాశాల విద్యార్థినీ విద్యార్థులకు వేమన పద్యాల పోటీలు నిర్వహించాము.

ఇందులో భాగంగా జనవరి 23 సోమవారము మధ్యాహ్నము మూడు గంటలకు వేమన శతకముపై కంఠస్థ పద్యాల పోటీని నిర్వహించాము. ఈకార్యక్రమములో కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు యన్. వై. స్వామి గారు మరియు కళాశాల తెలుగు అధ్యాపకులు యం. మౌలాలి గారు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. జనవరి 24 మంగళవారము మధ్యాహ్నము మూడుగంటలకు వేమన పద్యాలను చూడకుండా వ్రాసే పోటీని నిర్వహించాము. ఈపోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు వేమనపద్యాలను రాగ భావయుక్తంగా పాడి వినిపించారు. విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు జనవరి 25 బుధవారము కళాశాల ప్రార్థనా సమావేశములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శాంత మేడమ్ గారి చేతులమీదుగా భాహుమతులను ప్రదానము చేశాము.

## కార్యక్రమ ప్రయోజనాలు :

1. ప్రజాకవి వేమన గొప్పదనం గురించి తెలుసుకున్నారు.
2. వేమన శతకము విశిష్ఠత తెలుసుకున్నారు.
3. తెలుగు సాహిత్యములో వేమన విశిష్ఠతను గుర్తించారు.

## ఈ కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలు :







25.01.2023 08:32